నేటి నుంచి నేత్రదాన పక్షోత్సవాలు

కరపత్రాలను ఆవిష్కరించిన జెసి సేతుమాధవన్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో నేత్రదాన పక్షోత్సవాలను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ కోరారు. ఆగస్టు 25 నుంచి సెప్టెంబరు 8వ తేదీవరకు నిర్వహించే ఈ పక్షోత్సవాల్లో భాగంగా, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, నేత్రదానానికి ముందుకు వచ్చేలా వారిని చైతన్య పరచాలని సూచించారు. పక్షోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను తన ఛాంబర్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, కంటివైద్య నిపుణులు డాక్టర్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

స్లాబ్‌తో ఉన్న అంగన్వాడీ భవనాలన్నీ అక్టోబర్ 2 కు పూర్తికావాలి

- బాల్య వివాహాలపై అవగాహన పెంచాలి
- ప్రతి తల్లి పేరుతో మొక్క నాటాలి

ఐసిడిఎస్ వందరోజుల ప్రణాళిక సమీక్షలో కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర-విజయనగరం: ప్రస్తుతం నిర్మాణం లో ఉండి స్లాబ్ లెవెల్ కు వచ్చిన అంగన్వాడీ భవనాలు పూర్తి చేసి అక్టోబర్ 2 వ తేదీ నాటికి అప్పగించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. జిల్లాలో 259 అంగన్వాడీ భవనాలు ఉపాధి హామీ నిధులతో, 79 భవనాలు నాడు-నేడు కింద మొత్తం 285 నిర్మాణం లో ఉన్నాయని, పంచాయతి రాజ్ ఈ ఈ కలెక్టర్ కు తెలుపగా అందులో స్లాబ్ లెవెల్ లో ఉన్న 40 భవనాలను వంద రోజుల ప్రణాళిక క్రింద పూర్తి చేసి అక్టోబర్ 2 నాటికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మిగిలిన భవనాలను ఎప్పటికి పూర్తి చేస్తారో ఏక్షన్ ప్లాన్ ఇవ్వాలని అన్నారు. అన్ని ప్రభుత్వ అంగన్వాడీ భవనాల్లో తాగు నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్.డబ్ల్యు.ఎస్.ఎస్.ఈ. కు సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఐ.సి.డి.ఎస్. 100 రోజుల ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో అక్టోబర్ లోపల ప్రతి బాల బాలిక ఏదో ఒక పాఠశాలలోనే ఉండాలని, బడి బయట ఏ ఒక్కరూ ఉండకూడదని తెలిపారు. నెలలో ఒక్కసారి పాఠశాలల్లో , కళాశాలల్లో రక్త హీనత పై అవగాహన కలిగించాలని తెలిపారు. గ్రామాల్లో ప్రభుత్వం, ప్రైవేటు భవనాల వద్ద ప్రతి తల్లి పేరుతో మొక్కలు నాటాలని, అవసరమగు మొక్కలు సామజిక అటవీ శాఖ నుండి తీసుకోవాలని తెలిపారు. ఇందుకోసం వంద రోజుల ప్రణాళిక తయారు చేసుకొని ఆ ఆమేరకు మొక్కలు నాటాలని తెలి పారు. జిల్లాలో ఏ ఒక్క చోట బాల్య వివాహాలు జరగకుండా చూడాలని తెలిపారు. చట్టం లోని అంశాల పై లీగల్ సెల్ ద్వారా మండల స్థాయి లో అవగాహన కలిగించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో అనేక మంది పిల్లలు బరువు తక్కువగా ఉన్నారని, బరువు తక్కువ సంఖ్య తగ్గాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల వద్ద న్యూట్రి గార్డెన్లను పెంచడానికి అవకాశం ఉన్న చోట్లను గుర్తించి జాబితాలను ఇవ్వాలని, ఉద్యాన వన శాఖ ద్వారా న్యూట్రి గార్డెన్ల ను పెంచడానికి శిక్షణలు ఇవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్, వైద్య, విద్యా, ఉద్యాన, అటవీ శాఖల అధికారులు, ఐసిడీస్ పి.ఓ లు, విద్యుత్ శాఖల అధికారులు,సూపెర్వైజర్లు పాల్గొన్నారు.

పట్టణ ప్రజలు దోమల నివారణకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : పరిసరాల పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు తీసు కోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సి పల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు.దోమల లార్వా నిర్మూలించు టలో భాగంగా శనివారం పురపాలక సంఘ పరిధిలో గల రాణి మల్లమ్మ దేవి కొనేరులో గంబుషియా చేపలను మునిసిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్, మరియు బొబ్బిలి మలేరియా సబ్ యూనిట్ సిబ్బంది అయిన ఎంఎస్‌యుఓ బి.బలరాంనాయుడు, ఎం.పి.హెచ్.ఎస్ ఎస్. రాంబాబు, ఎంపిహెచ్ఎ (యమ్) ఈ. పైడపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అట్టాడ లేఅవుట్‌లో కదిలిన కబ్జా వ్యవహారం

విశాలాంధ్ర కథనంపై రెవెన్యూ స్పందన

విశాలాంధ్ర-జామి: మండలంలోని అట్టాడ గ్రామంలో భీమునిపట్నం సొసైటీ పేరుతో వేసిన భారీ లేఅవుట్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైన విషయం అందరికీ తెలిసిందే. అయితే రెవెన్యూ అధికారులు ఈవిషయాన్ని నిర్ధారించడమే కాకుండా హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేసారు. కానీ ఆక్రమిత భూమి లేఅవుట్ ప్రహరీలో కలిపి ఉండడంతో అక్కడ ప్రభుత్వ భూమి వుందనే సంగతి స్థానికులు మరిచిపోయే పరిస్థితి ఏర్పడింది. వెంటనే ఆయా ప్రభుత్వ భూమి చుట్టూ ఉన్న ప్రహరీని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈనేపథ్యంలో గురువారం విశాలాంధ్రలో వచ్చిన కథనానికి జామి తహశీల్దార్ ఐ. కృష్ణలత స్పందించారు. ప్రభుత్వం భూమిని ఆక్రమించి వేసిన లేఅవుట్‌ను, రెవెన్యూ ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డుల ప్రాంతాలను పరిశీలించారు. దీంతో లేఅవుట్ లో ఆక్రమణ భూముల విషయంలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారనే ఆశలు చిగురించాయి.

విమానాశ్రయానికి కేటాయించిన మిగులు భూములు వీఎంఆర్డీఏ కమిషనర్ పరిశీలన

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం మండలంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి గతంలో 2700 ఎకరాల భూములను ప్రభుత్వం సేకరించింది. సదరు భూముల్లో 2200 ఎకరాలు విమానాశ్రయ నిర్మాణానికి, మిగిలిన 500 ఎకరాలు వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం కేటాయించిన విషయం తెలిసిందే. కేటాయించిన స్థలాన్ని శనివారం విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (వి. ఎం. ఆర్. డి. ఏ) కమీషనర్ విశ్వనాథన్ స్థానిక తహసీల్దార్ ఎం సురేష్ మరియు ఇతర రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అదే విధంగా కొంగవానిపాలెం పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ) ద్వారా వేసిన లేఔట్ లో నుంచి వి. ఎం. ఆర్. డి. ఏ బృహత్తర ప్రణాళిక రహదారి వెళుతూ ఉంది. దీనిపై సదరు సంస్థ పెట్టుకున్న అభ్యంతరం మేరకు ఆ భూమిని కూడా పరిశీలించారు. అయితే గత ప్రభుత్వములో వివిధ ప్రణాళికల క్రింద పొందుపరిచిన మిగిలిన 500 ఎకరాల్లో ఈ ప్రభుత్వం తీసుకోబోయే చర్యలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

విమానాశ్రయం రిటర్న్ భూములను, మ్యాప్ ను పరిశీలిస్తూ అధికారులతో మాట్లాడుతున్న వి. ఎం. ఆర్. డి. ఏ కమిషనర్ విశ్వనాథన్

హుధూద్ గృహ సముదాయం లోని 78 ఇళ్లకు లబ్దిదారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : నగరంలోని లంకాపట్నం ప్రాంతంలో నిర్మించిన హుద్ హుద్ గృహ సముదాయంలోని 78 ఇళ్లకు సంబంధించి లాటరీ ప్రక్రియను నగరపాలక సంస్థ కార్యాలయంలో లబ్ధిదారుల సమక్షంలో నిర్వహించారు. శనివారం గృహ నిర్మాణ శాఖ, నగరపాలక సంస్థ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన లబ్ధిదారుల లాటరీ ప్రక్రియలో వచ్చిన నెంబర్ల ఆధారంగా గృహాలను కేటాయించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, గృహ నిర్మాణ శాఖ డి ఈ శ్రీనివాస్ మాట్లాడుతూ 2017లో సంభవించిన హుద్ హుద్ నేపథ్యంలో ప్రభుత్వం ఇల్లు కోల్పోయిన వారికి గృహ సము దాయాలు నిర్మించడం జరిగిందన్నారు. మొత్తం 432 గృహ సముదాయాలు నిర్మించగా వాటిలో 209 గృహాలను గతంలో లబ్ధిదారులకు అందించడం జరిగిం దన్నారు. ఈరోజు 78 మందికి లాటరీ విధానంలో గృహాలను కేటాయిం చామన్నారు. మిగిలిన ఇళ్ల ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించి త్వరలోనే వాటిని కూడా అందజేయడం జరుగుతుందన్నారు. లాటరీ విధానం పూర్తి పారదర్శకంగా ఉండే విధంగా లబ్ధిదారులతోనే ఎంపిక ప్రక్రియ చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఏఓ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శిరపురపు కి తత్వశాస్త్ర విభగంలో డాక్టరేట్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఆంధ్ర విశ్వ విద్యాలయంలో తత్వశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శిరపురపు వెంకట సత్యనారాయణకి వర్సిటీ డాక్టరేట్ లభించింది విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ బుంగ రవిబాబు పర్యవేక్షణలో "వాల్యూ ఓరియంటెడ్ ఎడ్యుకేషన్ విత్ రిఫరెన్స్ టూ ఇండియన్ కాంటెంపరరీ థింకర్స్" అనే అంశంపై పరిశోధన చేసారు ఈ సందర్భంగా ఏ యూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.శశి భూషణ్ రావు గారు డాక్టరేట్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ. నరసింహరావు డాక్టరేట్ ఉత్తర్వులు అంద జేశారు, తత్వ శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య వి.వెంకట రావు, ఆచార్యులు పరిశోధకులు అభినందించారు.

జెసి రాజుకు మదర్‌థెరిస్సా అవార్డు

విశాలాంధ్ర-బొబ్బిలి : గడచిన 25 సంవత్సరాల నుండి బొబ్బిలి, పరిసర ప్రాంత పేద, బడుగు, బలహీన ప్రజలకు, అనాధపిల్లలకు, ఆధారం, పోషణ లేని మహిళలకు విద్య, వైద్య, ఉపాధి, సేవలతో పాటు ఆర్థిక వేసులు బాటు కల్పిస్తూ బహుముఖ సేవలు అందిస్తున్న కారుణ్య ఫౌండేషన్ చైర్మన్, రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్, ప్రముఖ సామాజిక సేవకులు జె సి రాజుకు మహనీయులు, సేవామూర్తి మదర్ థెరిస్సా అవార్డ్ లభించింది. విజయ వాడ లో గత 50 సంవత్సరాలుగా సాహిత్య సామాజిక సేవా రంగాలలో బహుముఖ సేవలందిస్తున్న ప్రముఖ ఎక్సరే సాహిత్య, సామాజిక సేవా సంస్థ బొబ్బిలి పట్టణానికి చెందిన సామాజిక సేవకులు జెసి రాజుకు ప్రతిష్టాత్మక మదర్ థెరిస్సా అవార్డును ఇస్తున్నట్లు జెసి రాజు తెలిపారు . ఈ అవార్డ్ ను ఈ నెల 26న విజయవాడలోని హనుమంతరాయ గ్రంథాలయంలో ప్రముఖుల చేతుల మీదుగా అందుకోబోతున్నట్లు ఆయన తెలియ చేశారు.

కామ్రేడ్ కుప్పానాయుడు వర్ధంతి సభకు తరలిరండి

విశాలాంధ్ర-మెంటాడ: వ్యవసాయ సంఘం కార్మిక రాష్ట్ర ఉపాధ్యుడు పీడిత వర్గాలు ప్రయోజన కోసం పోరాడిన కమ్యూనిస్టు మాష్టర్ డాక్టర్ ఆర్. కుప్పా నాయుడు 13 వవర్ధంతి ఈ నెల 27వతేదీన మండల కేంద్రమైన మెంటాడ ఎస్.సి. కాలనీలో మండల మహాసభ నిర్వహించు నున్నట్లుఎ.పి. కౌలు రైతుల జిల్లా కార్యదర్శి రాకోటి రాములు, ఎపి. మండల వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్ష కార్యదర్శి లు పాంచాల రాములమ్మ, మంగళగిరి అప్పల నరసయ్య లు తెలిపారు. కామ్రేడ్ ఆర్ కుప్పా నాయుడు అనేక రంగాలలో దళిత, గిరిజన, పేదలు, రైతులు, కార్మికుల పక్షాన అలుపెరగిన పోరాట పటిమ నెలకొల్పినమహానేతకువర్ధంతి సభ, మహా సభకు ప్రజా సంఘ నేతలు, కార్మికులు, దళిత, గిరజనులు, నిరు పేద రైతులు, డప్పు కళాకారులు తదితరులు 27 వ తేది ఉదయం 10 గంటలకు మహా సభకు హాజరై విజయ వంతం వారు కోరారు.

డీలర్లు సమయానికి సరుకులు విడిపించాలి

తహసీల్దార్ అజురఫీ జాన్

విశాలాంధ్ర-మెరకముడిదాం: డీలర్లు నిత్యవసర సరుకులును సమయానికి విడిపించి ఎండియు ఆపరేటర్ కు అందించాలని తహసీల్దార్ అజురఫీ జాన్ అన్నారు. శనివారం నాడు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల డీలర్లు తో నెలవారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా డీలర్లు ను ఉద్దేశించి తహసీల్దార్ మాట్లాడుతూ లబ్దిదారులుకు సకాలంలో సరుకులు అందే విధంగా డీలర్లు కృషి చేయాలని ఆయన అన్నారు.ప్రతీ నెల 15 నుండి 20 తేదీలోగా ఏదో ఒక రోజు సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. సమస్యలు ఏమైనా వున్నాయా అని తహసీల్దార్,డీలర్లు ను అడుగగా ప్రతీ నెల అంగన్వాడీ కేంద్రాలు, మధ్యాహ్నం భోజనం పథకం సరుకులుకు, పిడిఎస్ సరుకులుకు మూడు సార్లు ఎంఎల్ఎస్ పాయింట్ కి వెళ్లి వేలి ముద్రలు వేయాల్సి వస్తుందని, మూడుసార్లు తిరగకుండా ఒకేసారి పిడిఎస్, మధ్యాహ్న భోజన పథకం ఐసిడిఎస్ ద్వారా వచ్చే సరుకులు ఎన్ని ఒకేసారి వస్తే డీలర్లకు అంత ఇబ్బంది ఉండదని తాహాసిల్దార్ కు తెలియపరిచారు. ఎంఎల్ఎస్ పాయింట్ చీపురుపల్లి, తెర్లాం నుండి కాకుండా బైరీపురం స్టేజ్-1 పాయింట్, మెరకముడిదాం మండలం లో ఉన్నది కావున సరుకులు సరఫరా చేస్తే రవాణా చార్జీలు, లేబర్ ఖర్చులు తగ్గుతాయని, అనుకున్న టైం కి సరుకులు రవాణా చేయడం జరుగుతుంది అని మొదలుగు సమస్యలను తహసీల్దార్ కు వివరించారు. అందుకు స్పందించిన తహసీల్దార్ డీలర్లు సమస్యలును ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్ళటం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మండల డీలర్లు సంఘం గౌరవ అధ్యక్షులు కెంగువ శ్రీను, అధ్యక్షులు సుంకరి జయసింహా నాయుడు, ఉపాధ్యక్షులు గొర్లె ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి-జమ్మూ మధ్యలో జమ్మూ రైల్వే గేటు వద్ద గుర్తుతెలియని వృద్ధుడు రైలు ఢీ కొట్టి మృతి చెందినట్లు సీఆర్పిఎఫ్ ఎస్సై మధుసూదన రావు తెలిపారు. శనివారం గుర్తుతెలియని వృద్ధుడు జమ్మూ గేటు వద్ద గుర్తుతెలియని రైలు బండి ప్రమాదంలో మరణించాడని అతని వయసు 60 సంవత్సరాలు ఉండవచ్చునని ఎస్సై తెలిపారు. మృతుడు తెల్ల లాల్చి, తెల్ల పంచి, ఆకుపచ్చ నిక్కరు, చేతిలో కర్ర ఉన్నది అని ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. మృతుని వివరాలు తెలిసినయెడల శ్రీకాకుళం రైల్వే ఎస్సై మధుసూదనరావు 9493474582 ఈ ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరని ఆయన తెలిపారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు ఆహ్వానం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ప్రభుత్వ జూనియర్ కళాశాల, శృంగవరపుకోట లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) ఓకేషనల్ కోర్సుకు సంబంధించి కంప్యూటర్ సైన్స్ భోధించుటకు అతిథి అధ్యాపకునిగా పనిచేయుటకు ఆశక్తి, అర్హత గలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడుచున్నది. కావున అభ్యర్థులు ఎవరైనా విద్యార్హత కల వారు 28/08/2024 సాయంత్రం 4 గంటల లోగా ధృవపత్రాల ఓరాక్స్ కాపీలు, బయోడేటా,ఫోటో కళాశాల కార్యలయంలో నేరుగా దరఖాసు సమర్పించవలెనని పిన్సిపాల్ పివి కృష్ణమూర్తి తెలిపారు.

తెర్లాం నూతన ఎస్ఐ గా సాగర్ బాబు

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం పోలిసుస్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బి.సాగర్‌బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్. ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలిస్ సిబ్బంది నూతన ఎస్ ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.

ఏడువొంపుల గెడ్డ సిష్టం పై ఆధారపడ్డ చెరువులను, ఛానళ్లను ఎమ్మెల్యే పరిశీలన

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గ పరిధిలో కోటశిర్లాం గ్రామ ప్రజలు నిన్న జరిగిన గ్రామసభలో తన దృష్టికి తీసుకువచ్చిన సాగునీటి సమస్యపై ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) శనివారం ఏడువొంపుల గెడ్డ సిష్టం ను పరిశీలించారు.. దాదాపు 5-6 కిమీ రైతులతో కలిసి చెక్ డ్యాములు అవసరమున్న ప్రాంతాలను పరిశీలించారు.. ప్రస్తుతం ఉన్న చెక్ డ్యాములతో పాటు మరొక రెండు చెక్ డ్యాములు జంతిబట్టి, మగతబట్టి వద్ద నిర్మాణ ఆవశ్యకత ఉన్నట్లు రైతులు తెలిపారు.. తద్వారా కొన్ని వందల ఎకరాల భూమిని సాగుచేసుకుంటూ ఈ కోటశిర్లాం రెవిన్యూ పరిధిలో ఉన్న రైతులను ఆదుకోవాలని కోరారు. రైతుల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకునివారి అవసరార్ధం సాగునీరు నిల్వ ఉండేలా చూసేందుకు నీటిపారుదల శాఖ మంత్రి తో మాట్లాడి అందుకి కావలసిన నిధులు మంజూరు చేసేలా ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతమ్మ, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

లెండీలో ముగిసిన ఈసీఈ, ఈఈఈ అధ్యాపక శిక్షణ

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ మండలం జొన్నాడ లెండి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఫీచర్ ట్రెండ్స్ ఇన్ ఎనర్జీ మేనేజ్మెంట్ ఫర్ స్మార్ట్ సిటీస్ పై ఆరు రోజుల ఆఫ్ లైన్ ఏటిఏఎల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఎఫ్‌డిపి విజయవంతంగా ముగింపు పలికారు ఐ ఈ ఈ ఈ యాంటీనా మరియు ప్రచార సంఘ సభ్యత్వ అభివృద్ధి వర్క్ షాప్ ను నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని సామక్ భట్టాచార్య ముఖ్యఅతిథిగా మరియు వక్తగా వ్యవహరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛానల్ బ్యాండ్ విడ్త్ యొక్క డిమాండ్ పెరుగుదలపై మాట్లాడినారు ఇది కమ్యూనికేషన్ కోసం అధిక ఫ్రీక్వెన్సీ ల అవసరానికి దారితీస్తుందని తెలిపారు రేడియో సైన్స్ కమ్యూనికేషన్ ఆధునిక అంశాల పోకడలను చర్చించారు ఈ కార్యక్రమంలో డిఎం వినోద్ కుమార్ రంజన్ కుమార్ బెహరా నిశాంత్ కుమార్ హనుమంతరావు సూర్య ప్రకాష్ ఎల్ ఎన్ శాస్త్రి ఎన్ దామోదర్ మధుసూదన్ రావు కరస్పాండెంట్ రామారెడ్డి ప్రిన్సిపాల్, హరిబాబు వైస్ ప్రిన్సిపల్ ఆచార్యులు జానకి పాపి నాయుడు ఇతర కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

అనధికార వ్యవసాయ మోటర్లు అధికంతో లో-వోల్టేజ్ సమస్య

విశాలాంధ్ర -మెరకముడిదాం: మండలంలో వ్యవసాయ మోటర్లు అనాధికారికంగా ఎక్కువగా ఉండ టం మెరకముడిదాం మండలంలో లో వోల్టేజ్ సమస్య అధికంగా ఉంది. అనాధికారికంగా వ్యవసాయ మోటార్ లో ఉన్నాయని అధికారులకు తెలిసినప్పటికీ,అనాధికార మోటర్లపై ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవట్లదో పలు అనుమానాలకు తావిస్తోంది. 100 కె వి ట్రాన్స్ ఫార్మర్ పరిధిలో అనాథరైజ్డ్ గా విద్యుత్ కలెక్షన్ లు 60 నుండి 70 వరకు ఉన్నవి. విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో అప్పుడప్పుడు లో వోల్టేజ్ సమస్య ఉన్నప్పటికీ, అనాధికారికంగా ఉన్న మోటార్లపై తగు చర్యలు తీసుకుంటే ఆథరైజ్డ్ గా ఉన్న మోటర్లుకు వోల్టేజ్ సమస్య ఉండదని అంటున్నారు. కావున ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకుంటారని మండల ప్రజానీకం ముక్తాకంఠంగా కోరుకుంటున్నారు.

అలమండ సంతకు అనుమతులు సిద్ధం

- నిన్నటి వరకు ఆందోళన చేసిన వారే మద్దతుగా..
- అటకెక్కిన మౌలిక సదుపాయాల కల్పన

విశాలాంధ్ర-జామి: వద్దించే వారు మనవారైతే దేనికైనా అనుమతులు రావడం ఎంత సేపు.. ఒకవైపు ఆర్థిక బలంతోపాటు అధికార పార్టీ బలం తోడైతే ఇక చెప్పేదేముంది. అనుకున్నదే జరుగుతుంది. అదే జరిగింది జామిమండలంలోని అలమండ పశువుల సంత అనుమతులు విషయంలో.. గత ప్రభుత్వంలో అలమండ సంతకు అనుమతులు ఇవ్వకుండా పాలకులు, అధికారులు అనేకఅడ్డంకులు పెట్టారు. ఇదే తరుణంలో గోసంరక్షణ కమిటీ పేరుతో ఓ సంస్థ నిర్వాహకులు సైతం సంతపై అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. సంతనిర్వాహకులు అధికార పార్టీ నేతలుగా మారిపోయారు. ఇక అభ్యంతరాలు పెట్టేవారిని తమదైన శైలితో ఒప్పించారు. అంతే అలమండ పశువుల సంతకు అనుమతులు ఇచ్చేందుకు అధికారికంగా కమిటీ ఆమోదం తెలిపేందుకు సిద్ధమయింది.

మౌలిక సదుపాయాలు మాటేమిటి..?

పశువుల సంతలో అనేక మౌళిక సదుపాయాలు ఉండాలని గగ్గోలు పెట్టిన వారు ఇప్పుడు మౌనం దాల్చడంతో ఇక అంతా ఓకే అనే విషయం స్పష్టంగా తేలిపోయింది. అందులో భాగంగా శనివారం జామి మండల పరిషత్ కార్యాలయంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఇవోపిఆర్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశానికి తహశీల్దార్, ఆర్‌టివో శాఖ, పంచాయతీ కార్యదర్శి, లొట్లపల్లి గ్రామ సర్పంచ్, సంత ప్రతినిధి, గోసంరక్షణ సమైఖ్య ప్రతినిధులు హాజరయ్యారు. కానీ వెటర్నరీ, పోలీస్, మార్కెటింగ్ శాఖ అధికారులు రాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేయడం జరిగింది.

వెలగవలసలో అత్యధికంగా కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు పై ఆర్డీవో తనిఖీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో గతంలో కులగణన సర్వే వాలంటీర్ల ద్వారా జరిగింది. మండలంలో మొత్తం 4000 మందికి కులగణన సర్వే జరి గింది. అందులో అత్యధికంగా వెలగవలసలో కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడంతో శనివారం బొబ్బిలి ఇంచార్జ్ రెవెన్యూ డివిజనల్ అధికారిని ఎం. సుధారాణి జాబితాలను తనిఖీ చేశారు. కులగణన జాబితా నందలి వివరములు సరైనవి కావని లబ్ధిదారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి హేమంత్ కుమార్, రెవెన్యూ అధికారులు ఎల్ గణపతి, ఆర్ రామయ్య, పి రోజా, ఎస్ శ్రీనివాసరావు, వీఆర్‌ఏ జనార్ధన్ పాల్గొన్నారు.

బోర్ కు శంకుస్థాపన

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి సచివాలయం-1, జి అగ్రహారంలో సుమారు 2,00,000 (రెండు లక్షలు) రూపాయలు ఎంపీపీ నిధులతో బోర్ ను వేయుటకు ఎంపీపీ ప్రతినిధి వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జడ్పిటిసి ప్రతినిధి మరియు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, వైసిపి ముఖ్యనాయకులు మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, జిల్లా వైసీపీ యువజన ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ తదితరులు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా, అపరిష్కృతంగా ఉన్న ఒక్కొక్క సమస్యను పరిష్కరించు కుంటూ వస్తున్నామని, ఇందులో భాగం గా మంచి నీటి బోర్ను ప్రారంభించం అన్నారు. ప్రజలకు మంచి చేయడం కోసం మేము ఎప్పుడు ముందు ఉంటాం అన్నారు. ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తున్నాం అన్నారు. అభివృద్ధిలో చీపురుపల్లి మండలంను రాష్ట్ర, జిల్లాలో నెంబర్ 1 ఉంచుతాం అన్నారు. ఈ కార్యక్రమం ఎంపీటీసీ ప్రతినిధులు కోసిరెడ్డి రమణ, కోరుకొండ దాలయ్య, వార్డు మెంబర్స్ రౌతు పైడిరాజు, మజ్జి శంకర్, కంచుపల్లి అశోక్, కర్రోతు ప్రసాద్, డి.జే, దబ్బాడ ఆనంద్, యలకల రమేష్, మండల రాజారావు, బుంగ సంతోష్, నాగచైతన్య, వినోద్, నియోజకవర్గ సోషల్ మీడియా కో- కన్వీనర్ ప్రభాత్ కుమార్, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు వ్యక్తి మృతి

విశాలాంధ్ర-జామి: మండలంలోని కలగాడ గ్రామంలో ఓ వ్యక్తి పాము కాటు గురై అక్కడికక్కడే మరణించాడు. కలగాడ గ్రామానికి చెందిన దాకమర్రి సింహాచలం(44) ప్రతిరోజు ఎల్. కోట మండలంలోని గోల్డ్ స్టార్ జంక్షన్ వద్ద పనికి వెళ్లి వస్తూ ఉంటాడు. ఎప్పటిలాగే శనివారం ఉదయం ఆయన భార్య మధ్యాహ్న భోజనం క్యారేజ్ రెడీ చేసి పనిలోకి వెళ్లిపోయింది.అయితే సింహాచలం గ్రామ సమీపంలోని యాళ్ల జగన్నాథం మామిడి తోటలో పుట్టకొక్కు కోసం వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో పని నుంచి ఇంటికి వచ్చిన ఆయన భార్యకు క్యారేజ్ అలాగే ఉండడం చూసి అనుమానంతో చుట్టుపక్కల ప్రాంతాలలో వెతకడం ప్రారంభించారు. చివరకు ఓ మామిడి తోటలో పాము కాటు గురై మరణించినట్లు గుర్తించారు. వెంటనే స్థానికులు సింహాచలంను జామి పీహెచ్ సీకి తరలించగా అప్పటికే ఆయన మరణించినట్లు ధ్రువీకరించారు. శవపంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

విద్యా సామర్థ్యాల తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తంచేసిన ఎంఈఓ త్రినాధరావు

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో ఉన్న లోచర్ల ఎంపీపీ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి జె త్రినాధ రావు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో విద్యార్థుల సామర్థ్యాలను విద్యాబోధనలో భాగంగా వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ చూపడం, టిఎల్ఎం వినియోగించి విద్యా సామర్థ్యాలు అభివృద్ధి చేయాలని కోరారు. వర్క్ బుక్స్ కరప్షన్ అప్డేట్ గా ఉండాలని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు. మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయం, టైం టేబుల్, రీడింగ్ రాయడం మొదలగు అన్నింటిపై సంతృప్తి చేశారు. ఈయనతో ఉపాధ్యాయులు బూరి. ఉమా మహేశ్వరరావు సహచర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిందితులకు శిక్షలు ఖరారు కావడంలో కోర్టు కానిస్టేబుళ్ళ విధులు క్రియాశీలకం

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలోని వివిధ పోలీసు స్టేషనుల్లో కోర్టు కానిస్టేబుళ్ళుగా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది మరియు వివిధ కోర్టుల్లో సమన్వయ అధికారులుగా పనిచేస్తున్న అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జూమ్ మీడింగు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూమ్ మీటింగు ద్వారా వివిధ పోలీసు స్టేషనుల్లో కోర్టు విధులు నిర్వహిస్తున్న పోలీసు కానిస్టేబుళ్ళు, హెడ్ కానిస్టేబుళ్ళు, సంబంధిత ఎస్ఐలు, సిఐలు, డిఎస్పీలతో నేరుగా మాట్లాడి, వారు ప్రస్తుతం నిర్వర్తిస్తున్న కోర్టు విధులు, వివిధ కోర్టుల్లో విచారణలో ఉన్న కేసుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. వివిధ కోర్టుల్లో విచారణలో ఉన్న కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారు కావడంలో కోర్టు కానిస్టేబుళ్ళు నిర్వహించే విధులు క్రియాశీలకమన్నారు. ప్రతీ రోజూ ఆయా పోలీసు స్టేషనులకు సంబంధించిన కేసులు ఏ కోర్టుల్లో విచారణలో ఉన్నవి, ఏ కేసుల్లో ప్రాసిక్యూషను జరుగనున్నవి, ఆయా కేసుల్లో సాక్షులకు సమన్లు సక్రమంగా అమలు జరిగేలా, సాక్షులు సకాలంలో కోర్టుకు హాజరయ్యేలా, న్యాయ స్థానంలో సాక్ష్యం చెప్పేందుకు వారికి అవసరమైన సహాయ, సహకారాలను అందించాలని ఆదేశించారు. కొన్నిసార్లు కోర్టుల్లో దాఖలైన అభియోగ పత్రాలను న్యాయస్థానాలు త్రిప్పి పంపినపుడు, సదరు విషయాన్ని సంబంధిత పోలీసు అధికారులు దృష్టిలో పెట్టి, అభియోగపత్రాల్లో అవసరమైన మార్పులు చేసి, వాటిని తిరిగి కోర్టుల్లో దాఖలు చేయాలన్నారు. ప్రతీ మాసం కోర్టులు జారీ చేసిన సమన్లు, వారంట్లును పోలీసు స్టేషను ప్రోసస్ రిజిష్టరులో నమోదు చేసి, కోర్టు రికార్డులతో విధిగా అధికారులు కంపేర్ చేయాలని ఆదేశించారు. కోర్టు అధికారులతో సమన్వయంగా వ్యవహరించాలని, ఎప్పటికప్పుడు కోర్టు క్యాలండరు నంబర్లు, పి.ఆర్.సి., ఎస్.సి. నంబర్లు వచ్చే విధంగా, ఆయా కేసుల్లో ప్రాసిక్యూషను త్వరితగతిన ప్రారంభమయ్యే విధంగా చూడాలన్నారు. సంబంధిత పోలీసు స్టేషను అధికారులు ప్రతీ రోజూ తమ కోర్టు కానిస్టేబుళ్ళతో సమావేశమై, ఆ రోజు కోర్టులో ప్రాసిక్యూషను జరిగిన తీరును, ఇతర విషయాలను అడిగి తెలుసుకోవాలన్నారు. శిక్షలుపడేందుకు అవకాశం ఉన్న కేసుల్లో ప్రాసిక్యూషను సక్రమంగా పూర్తి అయ్యే విధంగాను, సాక్షులు సాక్ష్యం చెప్పే విధంగాను, ఇతర సైంటిఫిక్ సాక్ష్యాలను సకాలంలో ప్రవేశపెట్టి, నిందితులకు శిక్షలుపడే విధంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లుతో కోర్టు కానిస్టేబుళ్ళు సమన్వయం సాధించాలన్నారు. అధికారులకు ఇప్పటికే అప్పగించిన ప్రియార్టీ కేసుల్లో నిందితులకు శిక్షలు పడే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రాసిక్యూషను త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని వివిధ న్యాయ స్థానాల్లో విచారణలో ఉన్న గంజాయి, పోక్సో, రేప్, హత్య కేసుల ప్రాసిక్యూషను సమయంలో సి.ఎం.ఎస్. సిబ్బంది సహకారాన్ని తీసుకోవాలని కోర్టు కానిస్టేబుళ్ళకు సూచించారు. కోర్టుల్లో అభియోగ పత్రాలు దాఖలు చేసినప్పటికీ కోర్టులు నంబర్లు ఇవ్వని కేసుల వివరాలను తన కార్యాలయానికి నివేదిస్తే, వాటిని జిల్లా న్యాయమూర్తి దృష్టికి తీసుకొని వెళ్ళి, త్వరితగతిన నంబర్లు వచ్చే విధంగా చర్యలు చేపట్టనున్నట్లుగా తెలిపారు. ఈ జూమ్ మీటింగులో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, డిసిఆర్బి సిఐ జె.మురళి, ఎస్బీ సిఐలు కే.కే. వి. విజయనాథ్, ఎ.వి.లీలారావు, పలువురు సిఐలు, ఎస్ఐలు, వివిధ పోలీసు స్టేషనులకు చెందిన కోర్టు కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: శ్రావణ మాసం శని వారం సందర్భంగా పట్టణం లోని టిటిడి ప్రాంగణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీస్వామి వారు అమ్మవారి అలంకరణగా అయ్యవారు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు పాణంగిపల్లి నరసింహా చార్యులు శ్రీస్వామి వారికి సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు విష్ణు సహస్రనామ పారాయణ లు చేసారు.

జెఎన్టియు జీవి కళాశాలలో రేడియో కమ్యూనికేషన్ గెస్టు సెమినార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఇటీవల జరిగిన జాతీయ అంతరిక్ష దినోత్సవ సందర్భంగాడాక్టర్. సోమక్ భట్టాచార్య (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వారణాసి) జేఎన్టీయూ గురజాడ విజయనగరం విశ్వవిద్యాలయం, కళాశాలలోని ఈసీఈ విభాగంను సందర్శించారు. దీనిలో భాగంగా భాగంగా డాక్టర్. భట్టాచార్యభారత దేశంలో రేడియో కమ్యూనికేషన్ వ్యవస్థపై విద్యార్థులకు వివరించారు. అలాగే ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సాంకేతిక రంగం గురించి, ముఖ్యంగా కమ్యూనికేషన్ విభాగం గురించి విషయాలు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్. సతీష్ రామ్ చౌదరి, డాక్టర్. కె బాబులు,డాక్టర్ కె సి బి రావు, ఆర్ గురునాథ డాక్టర్ టి ఎస్ఎన్ మూర్తి, డాక్టర్ అప్పలనాయుడు, డాక్టర్ బి నలిని,డాక్టర్ ఎం హేమ, ఇతర ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటల్లో రసం పీల్చే పురుగుల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-బాడంగి: పత్తి పంటను పట్టి పీడిస్తున్న రసం పీల్చేపురుగులు నివారణ కు రైతులు ప్రత్యేక చర్యలను తీసుకోవాలని మండల వ్యవసాయధికారి కే. శిరీష మండలం గొల్లది గ్రామంలో క్షేత్ర సందర్శన లో భాగంగా ప్రత్తి పంటను పరిశీలించి రసం పీల్చే పురుగులు యాజమాన్యం గురించి రైతులకు శనివారం అవగాహన కల్పించారు.రసం పీల్చే పురుగులు నివారణకు ఫిప్రోనిల్ నాలుగు గ్రాములు మందను/లీటర్ నీటిలో కలిపి ప్రత్తి పంట వెనుక వైపు బాగా తడిచేలా పిచికారీ చేయాలనీ సూచించారు.ఎరువులు మొదటి దఫగా కాంప్లెక్స్ ఎరువు 50 కేజీలు ఎకరాకి వేసుకోవాలని సూచించారు. అక్కడి నుంచి ప్రతి 20 రోజులకు ఒకసారి 30 నుంచి 35 కేజీల యూరియా 10 నుంచి 15వ కేజీల పొటాష్ నాలుగైదు సర్ల్ వరకు వేసుకున్నట్లయితే మంచిగా కాపు వస్తుందని చెప్పడం జరిగింది, వరి లైన్ ఉడుపు పద్ధతి నీ పరిశీలించడం జరిగింది. అనంతరం ఈపంట నమోదు పరిశీలించారు. కార్యక్రమం లో విఏఏ సతీష్తో పాటు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పలు ప్రవేటు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు

జ్ఞాన జ్యోతి స్కూల్లో ....

ది సన్ స్కూల్లో...

విశాలాంధ్ర-రాజాం: పలు ప్రైవేటు పాఠశాలలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు కృష్ణ, గోపిక వేషధారణం అలరించారు. కృష్ణుని పాటలకు నృత్యం చేసారు. ఆట పాటలతో కార్యక్రమం చాలాచక్కగా అలరించింది. విద్యార్థులకు కృష్ణాష్టమి గురించి వివరించారు. 'వుట్టి కొట్టుట' అనే కార్యక్రమం ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేప ద్రావణంతో నాణ్యమైన పంటలు

విశాలాంధ్ర-రాజాం: పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం రైతులు ఖర్చులేకుండా స్వయంగా తయారు చేసుకుని పంటలకు వేస్తున్న చేప ద్రావణంతో పంట దిగుబడులు పెరిగి నాణ్యమైన పంటలు పండుతాయని రాజాం అగ్రికల్చర్ ఏ.డి.కె.చంద్రరావు అన్నారు. రాజాం మార్కెట్ యార్డులో ప్రకృతి వ్యవసాయం రైతు రాష్ట్ర పతి అవార్డు గ్రహీత పెంకిగౌరీశ్వరరావు తయారుచేసిన చేప ద్రావణాన్ని శనివారం పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం ఖర్చులు పెరిగి వ్యవసాయానికి దూరమౌతున్న తరుణం లో పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం కల్పతరువులా రైతులను ఆదుకుంటుందన్నారు ప్రకృతివ్యవసాయం రైతు గౌరీశ్వరరావు గతపదేల్లుగా దేశవాళీ విత్తనాలతో పూర్తి అవగాహన తో ప్రకృతివ్యవసాయం చేస్తూ నియోజకవర్గంలో హెల్మ్ మెరీడల్ గా నిలిచారన్నారు అటువంటి రైతులకు వ్యవసాయసిబ్బంది ప్రోత్సహించాలన్నారు. రాజాం నియోజకవర్గం పరిధిలో రైతులు ప్రకృతి వ్యవసాయానికి ముందు వచ్చే వారికి వ్యవసాయశాఖ తరుపున సహకరి స్తామన్నారుఈ కార్యక్రమంలో రాజాం వంగర రేగిడి వ్యవసాయాదికారులు ఎమ్. రేణుకా సాయి,టి.కన్న బాబు జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్,మార్కెట్ యార్డ్ సెక్రటరీ పి. శ్రీనివాసరావు నాలుగు మండలాల అగ్రికల్చరల్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే చీపురుపల్లి ని నెంబర్ వన్ గా నిలుపుతాం...

విశాలాంధ్ర-చీపురుపల్లి: రాష్ట్రంలోనే చీపురుపల్లి మండలాన్ని నెంబర్వన్ వదములో నిలుపుతామని మండల వైసీపీ నాయకులు అన్నారు. శనివారం నాడు స్థానిక జి అగ్రహారంలో ఎంపీపీ నిధుల నుండి సుమారు రెండు లక్షల రూపాయల ఎంతో మంచినీటి బోరుబావి నిర్మాణానికి శంకుస్థాపన జరిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం జడ్పిటిసి ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసు నాయుడులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రారంభం నుండి ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజాసంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో ముందంజలో ఉందన్నారు. ఈ సందర్భంగా మండల వైసిపి ముఖ్యనాయకులు మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, జిల్లా వైస్సార్సీపీ యువజన ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా, అపరిష్కృతంగా ఉన్న ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామని, ఇందులో భాగంగా మంచి నీటి బోర్ను ప్రారంభించం అన్నారు. ప్రజలకు మంచి చేయడం కోసం మేము ఎప్పుడు ముందు ఉంటాం అన్నారు. ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతిని ధులు కోసిరెడ్డి రమణ, కోరుకొండ దాలయ్య, వార్డు మెంబర్స్ రౌతు పైడిరాజు, మజ్జి శంకర్, కంచుపల్లి అశోక్, కర్రోతు ప్రసాద్, డి.జె, దబ్బాడ ఆనంద్, యలకల రమేష్, మండల రాజారావు, బుంగ సంతోష్, నాగచైతన్య, వినోద్, నియోజకవర్గ సోషల్ మీడియా కో- కన్వీనర్ ప్రభాత్ కుమార్, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి : సీపీఎం

విశాలాంధ్ర-మందస: మందస ప్రాంతంలో సాగునీటి వనరులు ఉన్న వాటి ద్వారా రైతుల భూములకు సాగునీరు అందడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కళింగ దళ్, దబార్సింగ్, గోపాల సాగరం,దామోదర సాగరం రిజర్వాయర్ల ను ఆధునికరణ చేసి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, కార్యదర్శి వర్గ సభ్యులు కే. మోహన్ రావు డిమాండ్ చేశారు. శనివారం రైతు సంఘం నాయకులతో ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళింగ దళ్ రిజర్వాయర్ ఆయ కట్టు 7000 ఎకరాలు, డాబార్ సింగ్ 1000 ఎకరాలు, దామోదర్ సాగర్ రిజర్వాయర్ 2000 ఎకరాలకు సాగు నీరు ఇవ్వవలసి ఉండగా మధుములు పాడైపోయి, కాలువలు తవ్వక, షట్టర్లు నాసిరకం వలన పాడైపోవడంతో నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చీపి గడ్డ నుండి వృదాగా పోతున్న నీటిని గోపాలసాగరంకు మళ్లించడం ద్వారా పది గ్రామాలకు చెందిన సుమారు 1000 ఏకరా లకు నీరు అందించవచ్చు న్నారు. దాబార్సింగ్ రిజర్వాయర్ లో వర్షాకాలంలో కూడ చుక్కనీరు లేదని ప్రాజెక్ట్ డిజైనింగు లోపమే రైతులకు శాపంగా మారిందని వారన్నారు. టిడిపి, వైసిపి ప్రభుత్వాలు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన మహేంద్ర గిరులు నుంచి వచ్చిన నీరు వృధాగా సముద్రపాలవుతుందని విమర్శించారు. శ్రీకాకుళం వెనుకబడిన జిల్లా కాబట్టి పాలకుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రైతాంగానికి తీవ్రనష్టం వాటిల్లుతుందని,నదీ జలాలను ఉపయోగించు కోవడంలో పాలకులు వైఫల్యం చెందారని విమర్శించారు. ప్రాజెక్టులు కట్టి నాలుగు దశాబ్దాలు కావస్తున్న కాలువలు తవ్వడం పూర్తి కాలేదని విమర్శించారు. పాలకుల వైఫల్యమే జిల్లా రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీడి రైతు సంఘం జిల్లా కన్వనర్ తేప్పల. అజయ్ కుమార్, ఏపీ రైతు సంఘం నాయకులు ఎస్.లక్ష్మీనారాయణ, కే.కేశవరావు, అర్.ఏకాశి, యన్.లచ్చయ్య,పి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫోర్ట్ సిటీ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో రింగ్ రోడ్డు వద్ద ఉన్న ఫోర్ట్ సిటీ పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు.రెండవతరగతి చదువుతున్న పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు,గోపిక మరియు మీరాబాయి వేషాధారణలతో అందరినీఆకట్టుకున్నారు. అదేవిధంగా మిగిలిన తరగతి విద్యార్థులకు సంగీతం, నృత్యం, వక్తృత్వం, వ్యాసరచన తదితర విషయాలపై పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతు లను అందజేశారు. కృష్ణ జన్మాష్టమిని ఎందుకు జరుపుకుంటారు దాని ప్రత్యేకతను గురించి విద్యార్థులు చక్కగా వివరించారు. కొంతమంది విద్యార్థులు ఉట్టిసంబరంలో పాల్గొని అందరిచేత ఆకర్షించ బడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు (శివ) మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో శ్రీకృష్ణుడు ప్రత్యేక వారన్నారు. తల్లులకు బాలకృ ష్ణునిగా, చిన్నవారికి చిలిపి కృష్ణునిగా, స్త్రీల కు గోపికా వల్లభునిగా, పెద్దలకు గీతాకారునిగా ఇలా ప్రతి ఒక్కరి మదిలో ఏదీ ఒక రూపాన కొలువై ఉంటాడనీ, అందుకే కృష్ణుని జన్మదినం అంటే మన ఇంట్లో మనిషి పుట్టినరోజు అన్నంతఘనంగా నిర్వహించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ డాక్టర్ రీయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులను, వారి తల్లిదం డ్రులను, పాఠశాల సిబ్బందిని అభినందించారు.

వికె ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

బొబ్బిలి ఎమ్మెల్సీ బేబీనాయన

విశాలాంధ్ర-బాడంగి: తల్లిదండ్రులు లేని పిల్లలకు మీకే ట్రస్ట్ ఆర్థిక సేవలను అందించడం ప్రశంసనీయమని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రగారావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు లేని పిల్లలకు వసుధైక కుటుంబం యూనివర్సల్ ఫ్యామిలీ ట్రస్ట్ సమాకూర్చిన సైకిల్స్ మరియు స్కాలర్షిప్స్ ఆయన పంపిణీ చేశారు . ఈ సందర్భంగా(బేబీ నాయన)మాట్లాడుతూ ఈ కలికాలంలో ఇతరులకు సాయపడే గుణం ఉన్నవారు కొందరే ఉంటారని అన్నారు. దానికి ఉదాహరణగా ఎక్కడో అమెరికాలో ఉన్న వ్యక్తి వి కె ట్రస్ట్ ద్వారా బాడంగి పాఠశాల అనాథ విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి నెలవారీ స్కాలర్షిప్ రూపంలో 15 మంది అనాథ విద్యార్థులకు ఆర్థికంగా సాయం చేయటం గర్వించదగిన విషయమని అన్నారు. దూరప్రాంత నుంచి వచ్చిన విద్యార్థులకు గతంలో 15 ,ఈ రోజు 13 మొత్తం 28 సైకిల్స్ అందించటం ఎంతో ప్రశంసనీయమని అన్నారు. మరిన్ని సేవలను ఈప్రాంత పిల్లలకు వి కె ట్రస్ట్ వాళ్ళు అందించే కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్యే కోరారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి వారు చేసిన ఆర్థిక సహాయాన్ని విద్యార్థు లంతా సద్వినియోగం చేసుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని ఆయన అన్నారు. స్థానిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ ట్రస్ట్ సాయం చేయడంలో ముఖ్య భూమిక పోసించిన ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావుని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి భాస్కరరావు, సర్పంచ్ కె రమేష్, ఎంపీటీసీలు శ్రీను, గౌరి, పార్టీ నాయకులు తెంటు రవి, సత్యం,ఇతర నాయకులు, హెచ్ఎం సత్యన్నారాయణ, ఎంఈఓ లక్ష్మణ దొర, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తోపాటు పలువురు వ పాల్గొన్నారు. ..

వ్యాట్ టాక్స్ విషయంలో వేధింపులు ఆపండి...

ఆర్టీసీ అద్దె బస్సుల యజమానుల సంఘం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్రంలో ఏ జిల్లాల్లో లేని విధంగా జిల్లాలో ఆర్టీసీ అద్దె బస్సులు విషయంలో కోట్ల రూపాయలు వ్యాట్ టాక్స్ చెల్లించాలని డిసిటిఓ వేధింపులకు గురి చేస్తున్నారని ఆర్టీసీ జిల్లా అద్దె బస్సుల సంఘం ప్రెసిడెంట్ జివి రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక హెూటల్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014-2015 లో 3.34 కోట్ల రూపాయలు టాక్స్ చెల్లించడం జరిగిందని, మరలా చెల్లించాలని అధికారులు చెప్పడంతో సంబంధిత అధికారులను వ్యాట్ విషయంలో కలవగా కమర్షియల్ అధికారులు ఆర్టీసీ వారు 5% వ్యాట్ చెల్లించాలని సూచించడంతో ఆర్టీసీ వారు ఆ మొత్తాన్ని చెల్లించారని తెలిపారు. ఇప్పుడేమో 14 శాతం వ్యాట్ టాక్స్ చెల్లించాలని కమర్షియల్ శాఖ అధికారులు డిమాండ్ నోటీసులు జారీ చేశారని, ఆ డిమాండ్ నోటీసులు ఆధారంగా చేసుకుని అధికారులు తమ ఆస్తులను అటాచ్మెంట్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మేము చెల్లించిన మూడు కోట్ల 34 లక్ష బిల్లులు అడిగితే లేవని డీసిటీఓ అధికారులు అంటున్నారని, మాగోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.వీరిని అడిగితే వాళ్లని, వాళ్లని అడిగితే వీరని సమా ధానం చెబుతూ అద్దె బస్సులు యజమానులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వేధింపులు తట్టుకోలేక 250 అద్దె బస్సుల్లో సుమారు 45 బస్సులను నిలిపివేయడం జరిగిందని,ఈ విషయంపై సంబంధిత డీసిటీఓ కలిసేందుకు వెళ్తే కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మా గోడు ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాని పరిస్థితుల్లో అద్దె బస్సు యజమానులు కొట్టుమిట్టాడుతున్నారని, రాష్ట్రంలో ఏ జిల్లాల్లో లేని విధానాలను ఈ జిల్లాలో ఎందుకు అధికారులు అమలు చేస్తున్నారని, ప్రభుత్వం కలుగజేసుకుని ఈ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఆర్టీసీ అద్దె బస్సు యజమానుల సంఘం కార్యదర్శి రామకృష్ణ, ప్రేమ్ కుమార్, రత్న కిషోర్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి లక్షా వేయిరూపాయల విరాళం

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప ఆలయ నిర్మాణం నిమిత్తం కీర్తిశేషులు కొణతాల రాము కుమా రుడు సంతోష్ కుమార్ భాగ్యలక్ష్మి దంపతులు కుటుంబ సభ్యులు ఒక లక్ష వెయ్యిరూపాయలు విరాళంగా ప్రకటించారు. విరాళంగా ప్రకటించిన మొత్తము ఒక లక్ష ?1000 నగదును శనివారం ఆలయ కమిటీ సభ్యులు అప్పికొండ ఆదిబాబు, ఎస్విజి శ్రీనివాసరావు గంట్యాడ విష్ణుమూర్తి , దిలీప్ కుమార్ ధనుక గుడ్ల శ్రీను స్వాములకు, 101000 రూపాయల నగదును అందచేశారు.

వైభవంగా శ్రావణ శనివారం

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ గుణుపూరు ఉభయ గ్రామాలలో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శనివారం సందర్భంగా భక్తులంతా స్వామి అనుగ్రహం పొందుటకై స్వామి దర్శనం చేసుకుందిరి భక్తులు స్వామి అమ్మవార్ల కటాక్షం పొందుటకై అష్టలక్ష్మి ముడుపు ప్రదక్షిణలు చేసిరి ఈ మాసం లో వచ్చే శనివారాలు శ్రీమన్నారాయణుని ఆరాధనకు శ్రేష్టమైనదనీ వ్యాసభగవానుడు రచించిన భవిష్య పురాణం ప్రకారం ఈ మాసంలో ప్రత్యేకించి శనివారాలలో వెంకటేశ్వరున్ని ఆరాధించడం ద్వారా పూజలు చేయడం ద్వారా శని బాధల నుంచి ఉపశమనాన్ని కలిగిస్తాయని ఇది శాస్త్ర వచనమని ఆలయ అర్చకులు కాందూరి జగన్నాధాచార్యులు చెప్పారు.

వాహనాల తనిఖీ చేపట్టిన గజపతినగరం ఎస్సై

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని మధుపాడ గ్రామం వద్ద గజపతినగరం ఎస్సై కెలక్ష్మణరావు వాహనాల తనిఖీ కార్యక్రమం శనివారం చేపట్టారు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆకస్మిక వాహనాల తనిఖీ కార్యక్రమంలో పాటు హెల్మెట్ ధరించడం వలన కలిగే లాభాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు వాహనాల రికార్డులు లేనివారికి ఫైన్ లు వేయడం జరిగిందని తెలిపారు గంజాయి అక్రమ రవాణా నిరోధించే దిశగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్సిసి వైఆర్సి ఆధ్వర్యంలో వనమహోత్సవ్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: వాన్ మహెూత్సవ్ వెలిగించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు మాట్లాడుతూ ఫారెస్ట్ ఫెస్టివల్ ', ఇది భారతదేశంలో ఒక వారం పాటు జరిగే చెట్లను పెంచే వార్షిక పండుగ, దీనిని జూలై మొదటి వారంలో జరుపుకుంటారు. చెట్లను నాటడం ద్వారా, ప్రకృతి సౌందర్యంపై అవగాహన కల్పించడం ద్వారా మరియు తగ్గించడం, పునర్వినియోగం చేయడం రీసైకిల్ అనే భావనను ప్రోత్సహించడానికి పర్యావరణాన్ని పెంపొందించడం ద్వారా భూమిని గౌరవించడం మరియు ప్రేమించడం ద్వారా భారతీయ సంస్కృతి వారసత్వాన్ని ప్రతిబింబించే గొప్ప సాంప్రదాయ భారతీయ పండుగ ఇది. "వాన్" మరియు "మహెూత్సవ్" అనే పదాలు సంస్కృత భాష నుండి ఉద్భవించాయి. "వన" అని కూడా స్పెల్లింగ్ చేయగలిగే "వాన్" అనేది "అటవీ"ని సూచిస్తుంది మరియు "మహెూత్సవం" అనేది "మహా" అంటే గొప్ప మరియు "ఉత్సవ్" అంటే పండుగ. కాబట్టి "వాన్ మహెూత్సవ్" యొక్క సాహిత్యపరమైన అర్థాన్ని "ఒక గొప్ప అటవీ-పండుగ"గా భావించవచ్చు, ఈ సంఘటనను ప్రపంచవ్యాప్తంగా భారతీయ సమాజం చెట్లు నాటడం అనే ప్రధాన అంశంతో జరుపుకుంటారు. తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే వాసుదేవరావు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ డాక్టర్ జి ఈరన్న, ఐక్య ఏసీ డాక్టర్ వి సుధీర్, తెలుగు లెక్చరర్ శ్రీమతి రేచర్ల శ్రీలక్ష్మి , వై ఆర్ సి కోఆర్డినేటర్ చల్లా శ్రీనివాసరావు, ఎన్సిసి ఆఫీసర్ ఎస్కే వలి ఖాన్, లక్ష్మణ్, శివ, రామకృష్ణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణ పబ్లిక్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో ఉన్న నారాయణ పబ్లిక్ స్కూల్లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులుచేశ్రీకృష్ణుడు, గోపిక, సత్యభామ వేషదారణలు తోటి విద్యార్థులను, తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయిని, ఉపాద్యాయులను ఎంతగానో ఆకట్టు కున్నాయి. శ్రీకృష్ణుడు ఉట్టికొట్టే సన్నివేశం ప్రత్యేకం గా నిలిచింది. పాఠశాల కరస్పాండెంట్ ఎం నారాయణ రావు మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు విలువలకు నిలువటద్దం పండగలని శ్రీకృష్ణ జన్మాష్టమి పండగను స్కూల్లో జరుపుకోవడం వలన విద్యార్థులకు మన పండగల విశిష్టతలను గూర్చి, మన సంస్కృతి సంప్రదాయాలను, నైతిక విలువలను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమానికి పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

శ్రీదేవీ దండుమారమ్మ కళ్యాణ మండపంను ఆధునీకరిస్తాం

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసు కేంద్రంలోగల శ్రీ దేవీ దండుమారమ్మ కళ్యాణ మండపాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సందర్శించారు. పోలీసు సంక్షేమంలో భాగంగా కంటోన్మెంటు కాళీఘాట్ కాలనీలో శ్రీ దేవీ దండుమారమ్మ కళ్యాణ మండపంను జిల్లా పోలీసుశాఖ గతంలో నిర్మించి, పోలీసు సిబ్బంది నిర్వహించుకొనే శుభ కార్యక్రమాలకు తక్కువ మొత్తానికే అద్దెకు ఇస్తున్నారు. ఇప్పటి వరకు కళ్యాణ మండపంలోగల వసతులకు అదనంగా ఏర్పాటు చెయ్యాల్సిన అదనపు మౌలిక వసతుల కల్పనకు చేపట్టాల్సిన చర్యలు గురించి అధికారులతో జిల్లా ఎస్పీ చర్చించారు. పోలీసు కళ్యాణ మండపాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్వయంగా సందర్శించి, గదులను, ప్రాంగణాన్ని పరిశీలన చేసారు. కళ్యాణ మండపంలో చేపట్టాల్సిన మౌలిక వసతులు, అదనపు గదుల నిర్మాణం, పెయింటింగ్స్ వంటి అభివృద్ధి కార్యక్రమాలతోపాటు, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆధునీకరించేందుకు అవసరమయ్యే అంచనా వ్యయాలను రూపొందించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆధునిక కళ్యాణ మండపాలకు అనువుగా చేపట్టాల్సిన ఆధునిక మార్పులు శ్రీ దేవీ దండ మారమ్మ కళ్యాణ మండపంలో తీసుకొని వచ్చి, పోలీసు సిబ్బందికి అందుబాటులో తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ఎస్బీ సిఐ కే.కే.వి. విజయనాథ్, ఆర్ఐలు ఎన్. గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్ మరియు ఇతర పోలీసు అధికారులు, పాల్గొన్నారు.